T-SAT టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
TELANGANA RISING 2047
సెప్టెంబర్ 2025
Vol. VII, Issue 40



సెప్టెంబర్ 05:
ఉపాధ్యాయ దినోత్సవం



# ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు




## తెలంగాణ పునర్నిర్మాణానికి ఉపాధ్యాయుల సేవలు అవసరం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

















టి-సాట్ అందిస్తున్న
ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

T-SAT టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
SEPTEMBER 2025
Vol. VII, Issue 40
http:softnet.telangana.gov.in

## ఇ-మ్యాగజైన్



నవ నాగరిక సమాజంలో ఆయనో సాధారణ మనిషి. ఆదియుగంనుండి ఆధునిక శకం వరకూ జాతి జీవన వికాస మార్గదర్శకుడు. ఆతనే ఉపాధ్యాయుడు. "బడి" అనే నారుమడిలో "విద్య" అనే విత్తనం వేసి, "అక్షరం" అనే నీరు పోసి, "చెడు" అనే కలుపుతీసి, "నీతి" అనే ఫలాన్ని సమాజానికి అందించి "జ్ఞానం" అనే వెలుగును ప్రసాదించే చైతన్య శిల్పి గురువు. "విద్యార్థి" సంఘానికి దేహం వంటివాడైతే "ఉపాధ్యాయుడు" ఆత్మ. స్వతహాగా అధ్యయనశీలి కాబట్టి ఉపాధ్యాయులు సమాజంలోని నిగూఢమైన అంశాలను భవిష్యత్తు తరాలకు తెలియజెప్పడమే పరమావధిగా భావించి విలువలతో కూడిన విద్యా వ్యాప్తికి కృషి చేస్తారు. విద్యార్థులలో బుద్ధిబలాన్నీ, ఆత్మస్థైర్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని, నైతిక విలువలను, ఉన్నత వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తూ తద్వారా సమాజ శ్రేయస్సును కోరుకునే ఉపాధ్యాయుల సేవలు అమోఘనీయం, అనిర్వచనీయం. "విద్యకు విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అంకితం" కావాలంటారు ఉపాధ్యాయులకే తలమానికమైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. వారి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీ యేటా సెప్టెంబర్ 5న జరుపుకుంటున్న ఉపాధ్యాయుల దినోత్సవం రోజున విద్యార్థుల ఎదుగుదలనే గురుదక్షిణగా భావించే గురువులందరిని సత్కరించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. ఈ సందర్భంగా వారికి గురుపూజోత్సవ శుభాకాంక్షలు.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- తెలంగాణ పునర్నిర్మాణానికి టీచర్స్ సేవలు అవసరం: ముఖ్యమంత్రి
- ఐబిపిఎస్ – ఆర్ఆర్‌బీ పరీక్షలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం
- ఎన్ఎమ్ఎమ్ఎస్ పోటీ పరీక్షలపై అవగాహన తరగతులు
- స్ఫూర్తి: పాటల రచయిత మానుకోట ప్రసాద్ తో ముఖాముఖి
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు
- రైల్వే రిక్రూట్మెంట్ గ్రూప్-డి పోటీ పరీక్షలపై శిక్షణా తరగతులు
- ఇన్నోవేషన్ అండ్ డిజైన్ థింకింగ్: అభ్యాసంతో ఆవిష్కరణలు
- నిరుద్యోగ యువత కోసం ఉద్యోగాలు, ప్రవేశాల సమాచారం
- ఆరోగ్యమిత్ర: ప్రకృతి వైద్యంతో పరిపూర్ణ ఆరోగ్యం
- మనోమిత్ర: పిల్లల మానసిక అభివృద్ధిలో పేరెంట్స్, టీచర్స్ పాత్ర
- రైతుమిత్ర: ప్రత్తి పంటలో సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులు
- టి-సాట్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు


### తెలంగాణ పునర్నిర్మాణానికి ఉపాధ్యాయుల సేవలు అవసరం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సమాజంలో చైతన్యవంతమైన ఆలోచన చేయగలిగిన ప్రభుత్వ ఉద్యోగులలో ఉపాధ్యాయులు ముందు వరుసలో ఉంటారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శిల్ప కళా వేదిక లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన విద్యాశాఖను నేనే పర్యవేక్షించడం చాలా గర్వంగా ఉందన్నారు. నాటి తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని కొనియాడారు. ఎన్ని ఒడిదుడుకులకు లోనైనా సరే సమాజాన్ని ప్రభావంతం చేయడంలో ఉపాధ్యాయులు ముందుంటారని అన్నారు. పిల్లలను బాధ్యతాయుత పౌరులుగా ............

## GENREAL STUDIES

జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే ఎలాంటి పోటీ పరీక్షలకైన సరిపోయేట్టుగ అవగాహన తరగతులను రూపొందించి...

Continued on page 04

## RRB GROUP - D

రైల్వే రిక్రూట్మెంట్ గ్రూప్-డి పోటీ పరీక్షలకు సంబంధించిన శిక్షణా తరగతులను టి-సాట్ ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. గతవారం ప్రసారమైన శిక్షణా తరగతులను...

Continued on page 06

## AROGYAMITHRA

పంచ మహా భూతాలతో చేసేటటువంటి వైద్యమే ప్రకృతి వైద్యమని నేచర్ క్యూర్ హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్ మాలతి శ్యామల అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమం...

Continued on page 10

## MANOMITHRA

పిల్లల మానసిక అభివృద్ధిలో చుట్టూ ఉన్న బాహ్య, అంతర వాతావరణ పరిస్థితులు ప్రభావం చూపిస్తాయని కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, డాక్టర్ సి. వీరేందర్ అన్నారు. మనోమిత్ర...

Continued on page 11

## RAITHUMITHRA

తెలంగాణలో ప్రత్తి పంటను సుమారు 45 లక్షల హెక్టార్లలో సాగు చేస్తున్నారని దానికి గల కారణాలను, యాజమాన్య పద్ధతుల గురించి వ్యవసాయ నిపుణులు డా. జె.రాజేందర్...

Continued on page 11

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

తీర్చిదిద్దేందుకు కొత్తగా పదకొండు వేలమంది ఉపాధ్యాయులను నియమించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు ఎంతో అవసరమని, గురుపూజోత్సవం సందర్భంగా అటువంటి గురువులను సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సభను ప్రారంభించిన విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రానా, ఐఎఎస్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీసి వారి ప్రగతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ శుభాభినందనలు తెలియజేశారు. ఇందులో రాష్ట్ర మంత్రులు, విద్యాశాఖాధికారులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐబిపిఎస్ – ఆర్ఆర్‌బీ పరీక్షలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం




తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రీజనల్ రూరల్ బ్యాంక్స్ అయిన గ్రామీణ బ్యాంకులలో మొత్తం 950 పోస్టులకు గాను నోటిఫికేషన్ విడిదలైన సంగతి తెలిసిందే. ఐబిపిఎస్ "ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పెర్సనల్" నిర్వహిస్తున్న పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు నోటిఫికేషన్, పరీక్షలో రాబోయే పాఠ్యాంశాలు, వాటిని ఎలా అధ్యయనం చేయాలో అవగాహన కార్యక్రమాన్ని టి-సాట్ ప్రసారం చేసింది. కార్యక్రమంలో పాల్గొన్న రీజనల్ సబ్జెక్ట్ నిపుణులు డి. దివాకర్ మాట్లాడుతూ నోటిఫికేషన్ వివరాలతో పాటు ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షల గురించి, సబ్జెక్టులెన్ని, ప్రశ్నలెన్ని, మార్కులెన్ని, ఎంత సమయము మొదలైనవి వివరించారు. అలాగే రీజనింగ్ లో అడిగే టాపిక్స్, వాటికి కేటాయించిన మార్కులను వివరించారు. నిపుణులు కె. చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మ్యాథమ్యాటిక్స్ లో క్లర్క్స్ అండ్ ఆఫీసర్స్ కు ప్రశ్నలు వివిధ రూపాల్లో ఉంటాయని, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లోని టాపిక్స్, వాటికి మార్కులు మొదలైనవి వివరించారు. ఇంగ్లీష్ సబ్జెక్ట్ ఎక్స్‌పెర్ట్ టి.జి. రమా దేవి మాట్లాడుతూ ఇంగ్లీష్ సబ్జెక్టు మెయిన్స్ లో మాత్రమే ఉంటుందని, గతకాలం నాటి ఆర్.ఆర్.బి ప్రశ్నాపత్రాలను పరిశీలించి సన్నద్ధం కావాలని సూచించారు.

## చరిత్రలో ఈ రోజు-సెప్టెంబర్ 01

- ఇండియన్ స్టాండర్డ్ టైమ్ భారతదేశం అంతటా ప్రవేశపెట్టబడింది – 1947
- లైఫ్ ఇన్సూరెన్స్ వ్యాపారం జాతీయం చేయబడింది మరియు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏర్పడింది – 1956
- శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం స్థాపించబడింది – 1901
- భారత మాజీ లోక్‌సభ స్పీకర్ పిఎ సంగ్మా జన్మదినం – 1947

## ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ పోటీ పరీక్షలపై అవగాహన తరగతులు

8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి "నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్" జాతీయ ఉపకార వేతన పరీక్ష నవంబర్ 23వ తేదీన జరగనుంది. ఏటా నిర్వహించే ఈ ప్రతిభా పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రతీ నెల 1200 రూపాయల చొప్పున ఏటా 12 వేల రూపాయలు నగదు, నాలుగు సంవత్సరాల పాటు లభిస్తుంది. ఎన్ఎమ్ఎమ్ఎస్ పోటీ పరీక్షకు సంబంధించిన అవగాహన తరగతులను సుమారు 100 ఎపిసోడ్స్ టి-సాట్ ప్రసారం చేయడం ప్రారంభించింది. ప్రభుత్వ పాఠశాలల శలవు దినాలు తప్పించి మిగతా రోజులలో విద్యా ఛానల్ లో ప్రతీ రోజు ఉదయం పదకొండు గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు ప్రసారాలు కొనసాగనున్నాయి. అందులో ఈ వారం మ్యాథ్స్ పరీక్ష నిర్వహణ విధానం, అలాగే అనాలజీ, కోడింగ్ అండ్ డీకోడింగ్ పాఠ్యాంశాలపై అవగాహన కల్పించగా, సోషల్ సబ్జెక్టులో రైన్ అండ్ రివర్స్, టాంక్స్ అండ్ గ్రౌండ్ వాటర్, ఓషన్ అండ్ ఫిష్షింగ్, మనీ అండ్ బ్యాంకింగ్ పాఠాలను వివరించారు.




"చెడుగా ఆలోచించే గుణమే సగం సమస్యలకు కారణం" – రవీంద్రనాథ్ ఠాగూర్

All Rights Re-
Continuation...

# NMMS

| |
|---|
| NMMS (Scholarship) Exam - 2025 \| General - Introduction Scheme of Examination \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Social - Rain and Rivers \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Analogy \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Social - Tanks and Ground Water \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Coding and Decoding (Part-1) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Social - Ocean and Fishing \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Coding and Decoding (Part-2) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Social - Europe \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Coding and Decoding (Part-3) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Social - Money and Banking \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు-సెప్టెంబర్ 02

- ప్రపంచ కొబ్బరి దినోత్సవం
- ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి మరణం – 2009
- వియత్నాం జాతీయ దినోత్సవం – 1945
- నందమూరి హరికృష్ణ పుట్టినరోజు (తెలుగు దేశం పార్టీ మాజీ పొలిటికల్ బ్యూరో సభ్యుడు, నటుడు) – 1956
- తిరుపతి లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపించబడింది – 1954
- దిలీప్ రాయ్ (బెంగాలీ నటుడు మరియు దర్శకుడు) మరణం – 2010
- తెలుగు సినీ నటుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు – 1971
- తెలుగు పాత్రికేయ రంగ ప్రముఖుడు, నండూరి రామమోహనరావు మరణం – 2011
- కెనడా కార్మిక దినోత్సవం (సెప్టెంబర్‌లో మొదటి సోమవారం)

“ఒప్పుకొనే ధైర్యముంటే, తప్పులు ఎప్పుడూ క్షమించదగినవే” – బ్రూస్‌లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## స్ఫూర్తి: పాటల రచయిత మానుకోట ప్రసాద్ తో ముఖాముఖి





స్ఫూర్తి కార్యక్రమంలో పాటల రచయిత, గాయకులు, వరంగల్ నంది, గద్దరన్న అవార్డుల గ్రహీత మానుకోట ప్రసాద్ తో ఈ వారం ముచ్చటించడం జరిగింది. తెలంగాణ ఉద్యమం సాగుతున్నప్పుడు మానుకోటలో రాళ్ళదాడి జరిగిన సంఘటన పై "మానుకోట మట్టి పాట" అనే పాటల ఆల్బమ్ ను విడుదల చేసిన సందర్భంగా మిత్రుడు సూచించిన మేరకు తన ఇంటి పేరైన మడూరి ని మానుకోట గా మార్చుకోవడం జరిగిందన్నారు ప్రసాద్. తాను తత్వం, జానపదం, సామాజిక నేపథ్యం ఉన్న పాటలు రాశానని పేర్కొన్నారు అసలు పేరైన రాజేంద్రప్రసాద్. రచయిత కన్నా ముందే తాను ఓ గాయకుడునని అన్నారు. తండ్రి బుర్రకథ కళాకారుడు కాగా పెదనాన్న డ్రామా ఆర్టిస్ట్, తాత పద్యాలు వ్రాసేవారని, అలా నేనూ ఓ కళాకారునిగా మారానని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు-సెప్టెంబర్ 03

- కిషన్ మహారాజ్ జయంతి (తబ్లా మాస్ట్రో) – 1923
- డాక్టర్ ముల్లాపుడి హరిశ్చంద్ర ప్రసాద్ మరణం (ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆంధ్ర బిర్లా) – 2011
- సుప్రసిద్ధ కవి మరియు రచయిత కొసరాజు జననం – 1905
- ఖతర్ స్వాతంత్ర్యదినోత్సవం – 1971
- డాక్టర్ రంగస్వామి నరసింహన్ మరణం (ది డిజైనర్ ఆఫ్ ఇండియాస్ ఫస్ట్ జనరల్ పర్పస్ డిజిటల్ కంప్యూటర్ టిఫ్రాక్ 1959 లో) – 2007
- కార్ల్ డేవిడ్ ఆండర్సన్ పుట్టినరోజు (అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త, ఎలక్ట్రాన్ వ్యతిరేక కణమైన పాసిట్రాన్‌ను కనుగొన్నారు) – 1905
- భారతదేశ ప్రముఖ రచయిత్రి కిరణ్ దేశాయ్ పుట్టినరోజు – 1971

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు

జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే ఎలాంటి పోటీ పరీక్షలకైన సరిపోయేట్టుగ అవగాహన తరగతులను రూపొందించి ప్రసారం చేస్తోంది టి-సాట్. ఈ నేపథ్యంలో ప్రతీరోజు నిపుణ, విద్య ఛానళ్ళలో సాయంత్రం, ఉదయం వేళల్లో కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నది. గత వారం తరగతులో తెలంగాణ ఎకానమీలో పరిశ్రమలు, సేవా రంగం, తెలంగాణ పాలసీస్ మొదలైన పాఠ్యాంశాలు ప్రసారమయ్యాయి. ఇండియన్ హిస్టరీలో భాగంగా శాసనోల్ళంఘనం, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాలు, గాంధీ తొలి దశ ఉద్యమాలు, గాంధీ జీవిత చరిత్ర అంశాలపై నిపుణులు విశ్లేషణ చేశారు. తెలంగాణ జాగ్రఫీలో తెలంగాణ నీటిపారుదల, మినరల్స్, పరిశ్రమలు అండ్ సేవారంగం, తెలంగాణ టూరిజం మొదలైన అంశాలను విశ్లేషించారు నిపుణులు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ సబ్జెక్ట్ లో అర్థమ్యాటిక్ అంశంలో శాతాలు, లాభనష్టాలు, సాధరణ వడ్డీ, చక్రవడ్డీ అంశాలను పరీక్షలలో అడిగే ప్రశ్నల రూపంలో సమగ్రంగా వివరించారు.




"మనకు చాలా విజ్ఞానం ఉందని గర్వించడం అంతటి అజ్ఞానం మరోటి లేదు" – ఫ్రాంక్లిన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# GENERAL STUDIES


| |
|---|
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-4) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern India) - Gandeyayugam-Shasanollanghana Udyamam \| GS for All Competitive Exams |
| Telangana Geography - తెలంగాణ నీటిపారుదల (పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic-Percentages (Part-2) \| General Studies for All Competitive Exams |
| Telangana Geography - తెలంగాణ నీటిపారుదల (పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-5) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern India) - Sahaya Nirakarana Udyamam (సహాయ నిరాకరణ ఉద్యమం) \| GS for All CE |
| Quantitative Aptitude - Arithmetic - Profit & Loss (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Profit & Loss (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Economy - Service Sector (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern India) - Quit India Movement \|\| GS for All Competitive Exams |
| Telangana Geography - Minerals (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Profit & Loss (Part-3) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Economy - Service Sector (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Geography - Minerals (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern India) - 1923 To 1947 Madhya Sanghatanalu \|\| GS for All Competitive Exams |
| Telangana Economy - Telangana Policies & Budget \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern India) - Gandhi Tholi Dasha Udyamalu \|\| GS for All Competitive Exams \|\| T-SAT |
| Telangana Geography - తెలంగాణ పరిశ్రమలు మరియు సేవారంగం (పార్ట్ -1) \| General Studies for All CE |
| Quantitative Aptitude - Arithmetic - Simple Interest (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Geography - తెలంగాణ పరిశ్రమలు మరియు సేవారంగం (పార్ట్ -2) \| General Studies for All CE |
| Quantitative Aptitude - Arithmetic - Simple Interest (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Economy - Telangana Policies (తెలంగాణ విధానాలు) \|General Studies for All Competitive Exams |
| Indian History (Modern India) - గాంధేయ వాదం - గాంధీ జీవిత చరిత్ర \|\| General Studies for All CE |
| General Science - Physics - Waves (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern India) - సుభాష్ చంద్రబోస్ - ఆజాద్ హింద్ ఫౌజ్ \|\| General Studies for All CE |
| Telangana Geography - Telangana Tourism Sector (పర్యాటక రంగం) \| General Studies for All CE \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Compound Interest (Part-1) \| General Studies for All CE \| T-SAT |

“శరీరానికి వ్యాయామం అవసరమైనట్లే మెదడుకు పుస్తక పఠనం అవసరం” – అబ్రహం లింకన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## రైల్వే రిక్రూట్మెంట్ గ్రూప్–డి పోటీ పరీక్షలపై శిక్షణా తరగతులు




రైల్వే రిక్రూట్మెంట్ గ్రూప్–డి పోటీ పరీక్షలకు సంబంధించిన శిక్షణా తరగతులను టి–సాట్ ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. గతవారం ప్రసారమైన శిక్షణా తరగతులను పరిశీలించినట్లయితే కరెంట్ అఫైర్స్ లో భాగంగా ఇండియా మరియు పొరుగు దేశాలైన చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, మాల్దీవ్స్, నేపాల్, భూటాన్ మరియు మంగోలియాల మధ్య సత్సంబంధాల గురించి సమగ్రంగా నిపుణులు వివరించారు. వెర్బల్ రీజనింగ్ లో అనాలజీ, ఆల్ఫాబెట్ నంబర్ టెస్ట్, కోడింగ్ అండ్ డీకోడింగ్, కోడింగ్ అండ్ అసమానతలు, సెరీస్ టెస్ట్ మొదలైన అంశాలను వివరించారు. ఇండియన్ ఎకానమీలో భాగంగా ప్లానింగ్, ఇండియన్ ఫిస్కల్ సిస్టమ్ – బడ్జెట్, ఫైనాన్స్ కమీషన్, అగ్రికల్చర్ సెక్టార్ అంశాలపై పరీక్షలలో వచ్చే ప్రశ్నలను ఉదహరిస్తూ బోధించారు నిపుణులు. ఇండియన్ హిస్టరీలో భాగంగా డిల్లీ సుల్తానులు, భక్తి సూఫీ ఉద్యమాలు, మొఘల్ సామ్రాజ్యానికి సంబంధించి నాలుగు భాగాలను సోదాహరణంగా నిపుణులు బోధించారు.

# RRB GROUP - D 2025

| |
|---|
| International Relations-India & Neighboring Countries India & China (P-1) General Studies for All CE |
| Verbal Reasoning - Analogy (అనాలజి) \| General Studies for All Competitive Exams \| TSAT |
| RRB Group D - General Awareness - Indian Economy - Plannings (ప్రణాళికలు) (Part-1) \| T-SAT |
| RRB Group D - 2025 \| Indian History (Medieval) - ఢిల్లీ సుల్తానులు - లోడి వంశము \| T-SAT |
| RRB Group D - International Relations - India - Pakistan Relations \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Alphabet & Number Test \| \| T-SAT |
| RRB Group D - General Awareness - Indian Economy - Plannings (ప్రణాళికలు) (Part-2) \| T-SAT |
| Indian History (Medieval India) - Bhakthi - Sufi udyamalu (భక్తి : సూఫీ ఉద్యమాలు) (Part-1) \| T-SAT |
| RRB Group D - General Awareness - Indian Economy - Plannings (ప్రణాళికలు) (Part-3) \| T-SAT |
| Indian History (Medieval India) - Bhakthi - Sufi udyamalu (భక్తి : సూఫీ ఉద్యమాలు) (Part-2) \| T-SAT |
| RRB Group D - International Relations - India - Bangladesh Relations \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning – Coding & Decoding (Part-1) \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning – Coding & Decoding (Part-2) \| T-SAT |
| RRB Group D - International Relations - India - Afghanistan , India - Sri Lanka Relations \| T-SAT |
| RRB Group D - General Awareness - Economy - Indian Fiscal System - Budget (బడ్జెట్) (Part-1) \| T-SAT |
| Indian History (Medieval India) - Mughal Samrajyam (మొఘల్ సామ్రాజ్యం) (Part-1) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| RRB Group D - General Awareness - Economy - Indian Fiscal System - Budget (బడ్జెట్) (Part-2) \| T-SAT |
| Indian History (Medieval India) - Mughal Samrajyam (మొఘల్ సామ్రాజ్యం) (Part-2) \| T-SAT |
| RRB Group D - International Relations - India - Maldives Relations \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning – Coding Asamanathalu (కోడింగ్ అసమానతలు) \| T-SAT |
| Indian History (Medieval India) - Mughal Samrajyam (మొఘల్ సామ్రాజ్యం) (Part-3) \| T-SAT |
| RRB Group D - International Relations - India - Nepal , India - Bhutan \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning – Series Test (Part-1) \| T-SAT |
| RRB Group D - General Awareness - Economy - FRBM act, Finance Commission (part-3) \| T-SAT |
| RRB Group D - International Relations - India - Asian Nations (India - Mangolia) \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning – Series Test (Part-2) \| T-SAT |
| RRB Group D - General Awareness - Indian Economy - Agriculture Sector (part-1) \| T-SAT |
| Indian History (Medieval India) - Mughal Samrajyam (మొఘల్ సామ్రాజ్యం) (Part-4) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు–సెప్టెంబర్ 04

- జె.వి.నరసింగ్ రావు మరణం (AP 1956 యొక్క జెంటిల్మెన్ ఒప్పందంలో తెలంగాణ ప్రాంతం నుండి సంతకం చేసిన వారిలో ఒకరు) – 1972
- భారత స్వాతంత్ర్య సమరయోధుడు దాదాభాయి నౌరోజీ జననం – 1825
- గూగుల్ స్థాపించబడిన రోజు – 1998
- భూపేంద్రనాథ్ దత్తా (విప్లవాత్మక, స్వాతంత్ర్య సమరయోధుడు) పుట్టినరోజు – 1880
- మాక్స్ డెల్బ్రక్ జననం (మాలిక్యులర్ బయాలజీ యొక్క మార్గదర్శకుడు) – 1906
- ప్రసిద్ధిచెందిన తెలుగు రచయిత కొమ్మూరి వేణుగోపాలరావు జననం – 1935
- పోలీస్ ఉన్నతోద్యోగి, "కడప పులి" గా పేరుగాంచిన చదలవాడ ఉమేశ్ చంద్ర మరణం – 1999
- భారత క్రికెట్ జట్టుకు వికెట్ కీపర్ గా పనిచేసిన కిరణ్ మోరే పుట్టినరోజు – 1962

"విజేత అవ్వాలంటే ఎవరినో ఓడించాల్సిన అవసరం లేదు, ముందు మనల్ని మనం గెలవాలి" – గౌతమ బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ఇన్నోవేషన్ అండ్ డిజైన్ థింకింగ్: అభ్యాసంతో ఆవిష్కరణలు




జీవితకాల అభ్యాసం ద్వారా ఆవిష్కరణలను కనుగొనే విధానాలను వివరించారు బి. అంజిరెడ్డి ఈ వారం ఇన్నోవేషన్ అండ్ డిజైన్ థింకింగ్ కార్యక్రమంలో. అంతర్జాతీయ స్థాయి విద్య కేవలం వాణిజ్యానికే పరిమితం అయిందని, విద్య అనేది వ్యక్తి జీవన వికాసంతో పాటు బ్రతుకు తెరువును కల్పించే దిశగా ఉండాలని అంటారు అంజిరెడ్డి. అందుకే తాను ఐటి ఉద్యోగాన్ని వదులుకొని, విశాఖపట్టణం లోని ఓ గ్రామంలో మూసివేసిన కళాశాలను పునరుద్ధరించి, అక్కడ విద్యార్థులకు సృజనాత్మక, సహజ బోధనా పద్ధతులను నేర్పిస్తున్నానని పేర్కొన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో విలువలు కనుమరుగవుతున్నాయనే ఉద్దేశ్యంతో మన మూలాలను విద్యార్థులకు నేర్పిస్తున్నామన్నారు. ఆత్మవిశ్వాసాన్ని కలిగించేందుకు ట్రెకింగ్, చేయడం ద్వారా నేర్చుకోవడం అనే ప్రక్రియ ద్వారా చేసే పని పట్ల అవగాహన కల్పిస్తున్నామని, అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని గురించి విద్యార్థులకు నేర్పిస్తున్నామని అన్నారు.

# ఔత్సాహిక నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ సమాచారం

## ఉద్యోగాలు :

- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ లో అడిషనల్ డైరెక్టర్, క్లర్క్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు
- గోవా షిప్ యార్డ్ లిమిటెడ్ లో మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు
- న్యూఢిల్లీ – ఇంటెలిజెంట్ కమ్యూనికేషన్ సిస్టమ్స్ ఇండియా లిమిటెడ్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు
- భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ లో గ్రేడ్-4 ఆర్టిజన్ పోస్టులు
- లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ ఇంజినీర్, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తదితర పోస్టులు
- నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ లో ఫిజీషియన్ పోస్టులు
- ప్రభుత్వ సంస్థ బీఈఎంఎల్ లో సీజీఎం, జనరల్ మేనేజర్, మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు
- బెంగళూరు – భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో ప్రాజెక్ట్ ఇంజినీర్, ట్రెయినీ ఇంజినీర్, ఫీల్డ్ ఆపరేటర్ ఇంజినీర్ తదితర పోస్టులు
- ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ లో ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ సైంటిస్ట్ తదితర పోస్టులు
- న్యూఢిల్లీ – ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & కామర్స్ లో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్, ప్రొఫెషనల్ అసిస్టెంట్, లైబ్రరీ అటెండెంట్, సెమీ ప్రొఫెషనల్ అసిస్టెంట్ పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

- జలంధర్ – డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో టెక్నికల్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్, టెక్నీషియన్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- దులియాజన్(అస్సాం) – ఆయిల్ ఇండియా లిమిటెడ్ లో సూపరింటెండింగ్ ఇంజినీర్(గ్రేడ్-సి), సీనియర్ ఆఫీసర్ (గ్రేడ్-బి), హిందీ ఆఫీసర్ తదితర పోస్టులు
- పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ఫీల్డ్ ఇంజినీర్, సూపర్ వైజర్ పోస్టులు
- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- ఉద్యోగం: రాష్ట్రీయ కెమికల్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ పోస్టులు
- రాయ్ పూర్ - ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో రేడియేషన్ ఆంకాలజీ, న్యూక్లియర్ మెడిసిన్ తదితర పోస్టులు
- చెన్నై - దక్షిణ రైల్వేలో అప్రెంటిస్ పోస్టులు
- కేరళ – ఇండియన్ నేవల్ అకాడమీ - షార్ట్ సర్వీస్ కమిషన్ లో ఆఫీసర్ పోస్టులు
- ఉద్యోగం: రైల్వే రిక్రూట్ మెంట్ సెల్ - వెస్ట్ సెంట్రల్ రైల్వేలో అప్రెంటిస్ పోస్టులు
- తమిళనాడు – ది ఇండియన్ రేర్ ఎర్త్ లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్ టెక్నీషియన్, ట్రేడ్ అప్రెంటిస్ తదితర పోస్టులు
- హైదరాబాద్ – నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ లో అప్రెంటిస్ పోస్టులు
- పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ లో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ పోస్టులు
- స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ – ఇండియన్ ఆర్మీలో లెఫ్ట్ నెంట్(మెన్) పోస్టులు
- భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ లో ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- బెంగళూరు – భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ లో మేనేజ్ మెంట్ ట్రైనీ(గ్రేడ్-2) పోస్టులు

## ప్రవేశాలు :

- ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లో పీజీ స్కాలర్ షిప్ ప్రవేశాలు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు- సెప్టెంబర్ 05

- భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవము (సర్వపల్లి రాధాకృష్ణన్ జయంతి) – 1888
- భారతరత్న మరియు నోబెల్ శాంతిబహుమతి గ్రహీత మదర్ తెరెసా మరణం – 1997
- భారతదేశపు రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జననం – 1888
- తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం పుట్టినరోజు – 1955
- తెలుగు క్రైస్తవ పదకవితా పితామహుడు పురుషోత్తమ చౌదరి జననం – 1803
- భారతీయ శాస్త్ర పరిశోధకుడు హోమీ సేత్నా మరణం - 2010

### ఆరోగ్యమిత్ర: ప్రకృతి వైద్యంతో పరిపూర్ణ ఆరోగ్యం



పంచ మహా భూతాలతో చేసేటటువంటి వైద్యమే ప్రకృతి వైద్యమని నేచర్ క్యూర్ హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్ మాలతి శ్యామల అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో పకృతివైద్యంతో పరిపూర్ణ ఆరోగ్యం అనే అంశంపై మాట్లాడుతూ డిటాక్సిఫికేషన్ పద్ధతి ద్వారా శరీరంలో ఉన్న అన్ని మలినాలను బయటకు పంపించేదే ప్రకృతి వైద్యమని అన్నారు. మన శరీరంలో ఉన్న జీవక్రియ కార్యకలాపాలను మెరుగుపరచి రోగనిరోధక శక్తిని ప్రకృతి వైద్యం పెంపొందింపచేస్తుందని, దీర్ఘకాలిక వ్యాధులకు ఈ వైద్యం బాగా పనిచేస్తుందని అన్నారు. అలాగే ఆరోగ్యానికి ప్రకృతివైద్యం ఏ విధమైన ఆహారాన్ని సూచిస్తుంది, ప్రకృతివైద్యం మరియు ఆధునిక వైద్యానికి మధ్య పోలికలను వివరిస్తూ ప్రకృతి వైద్యంలో ఉపవాసం ప్రాముఖ్యత ఏమిటి? దాన్ని సురక్షితంగా ఎలా చేయాలి? ఇంకా ఫ్యాటీ లివర్, రక్తపోటు, ఆర్థరైటిస్ వంటి వ్యాధులు ప్రకృతివైద్యంతో నయం అవుతాయా? వృద్ధుల ఆరోగ్య సంరక్షణలో ఏ విధంగా సహాయపడుతుంది? మొదలైన విషయాలను సమగ్రంగా వివరించారు డాక్టర్ మాలతి శ్యామల.


## చరిత్రలో ఈ రోజు-సెప్టెంబర్ 06

- పాకిస్థాన్ రక్షణ దినోత్సవం
- స్వాజిలాండ్ స్వాతంత్ర్య దినోత్సవం – 1968
- నేషనల్ కాఫీ ఐస్ క్రీమ్ డే (యునైటెడ్ స్టేట్స్)
- శరత్ చంద్రబోస్ జన్మదినం (రాజకీయవేత్త, భారత స్వాతంత్ర్య కార్యకర్త) – 1889
- ప్రఖ్యాత నేత్రవైద్య నిపుణుడు డాక్టర్ పెరుగు శివారెడ్డి మరణం – 2005
- తెలుగు ఆచార్యుడు తూమాటి దోణప్ప మరణం (రచయిత, తెలుగు విశ్వవిద్యాలయం మొదటి వైస్ ఛాన్సలర్) – 1996
- పాకిస్థాన్ మాజీ క్రికెట్ క్రీడాకారుడు సయీద్ అన్వర్ పుట్టినరోజు - 1968



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## మనోమిత్ర: పిల్లల మానసిక అభివృద్ధిలో పేరెంట్స్, టీచర్స్ పాత్ర




పిల్లల మానసిక అభివృద్ధిలో చుట్టూ ఉన్న బాహ్య, అంతర వాతావరణ పరిస్థితులు ప్రభావం చూపిస్తాయని కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, డాక్టర్ సి. వీరేందర్ అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో "పిల్లల మానసిక అభివృద్ధిలో పేరెంట్స్, టీచర్స్ పాత్ర" అనే అంశంపై మాట్లాడుతూ బాహ్య వాతావరణంలో తల్లిదండ్రులు, కుటుంబం, స్కూలు, స్నేహితులు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ పిల్లలను ప్రభావితం చేస్తాయని అన్నారు. అయితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిత్యం పిల్లలను గమనిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. పిల్లలకు కావలసిన మానసిక, శారీరక, విద్య, సామాజిక అవసరాలను సరైన విధంగా తీర్చితే పిల్లల భవిష్యత్ బాగుంటుందని పేర్కొన్నారు. పిల్లలు ఒత్తిడికి లోనుకాకుండా చూడాల్సిన బాధ్యతను పేరెంట్స్, టీచర్స్ తీసుకోవాలని, ముఖ్యంగా వారిని నిర్బంధించకూడదని సూచించారు. అదేవిధంగా పిల్లలకు స్వేచ్ఛనిస్తూ, వారు తప్పులు చేస్తున్నప్పుడు వాటిని సరిదిద్దుకునే పద్ధతులను వివరించగలిగితే పిల్లల్లో ప్రగతిశీల ఆలోచనా దృక్పథం అలవడుతుందని పేర్కొన్నారు.

## చరిత్రలో ఈ రోజు–సెప్టెంబర్ 07

- రవి నారాయణ రెడ్డి మరణం (ఉస్మాన్ అలీ ఖాన్ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ తిరుగుబాటులో నాయకుడు) – 1991
- బ్రెజిల్ స్వాతంత్ర్య దినోత్సవం – 1822
- జాతీయ బీర్ ప్రేమికుల రోజు
- ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాత మరియు సాహిత్య రచయిత ఉషశ్రీ మరణం – 1990
- భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి గుత్తా జ్వాల జననం – 1983
- ఇంగ్లాండు మహారాణి ఇంగ్లాండ్ యొక్క ఎలిజబెత్ I జననం – 1533
- మలయాళ సినీ నటుడు మమ్ముట్టి పుట్టినరోజు – 1951

## రైతుమిత్ర: ప్రత్తి పంటలో సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులు



తెలంగాణలో ప్రత్తి పంటను సుమారు 45 లక్షల హెక్టార్లలో సాగు చేస్తున్నారని దానికి గల కారణాలను, యాజమాన్య పద్ధతుల గురించి వ్యవసాయ నిపుణులు డా. జె.రాజేందర్ శాస్త్రవేత్త(ప్లాంట్ పాథాలజీ) తెలియజేశారు. ఈ వారం టి – సాట్ నెట్వర్క్ నిర్వహించే వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని ప్రస్తుతం ప్రత్తి పంట సాగుకు అనువైన రకాలు, సస్యరక్షణ చర్యలు, ఎంత మోతాదులో రసాయన ఎరువులు వినియోగించాలో అనే అంశంపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. ప్రత్తి పంటలో వచ్చే తెగులు, రసం పీల్చే పురుగు, పచ్చ దోమ, పేనుబంక, కాండం తొలుచు పురుగు, విత్తనోత్పత్తి, యాజమాన్య పద్ధతులు, కీటకాల నివారణ చర్యల పై జాగ్రత్తలు గురించి వివరించారు. అలాగే ప్రత్తి పంటలో పురుగు రాకముందే సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చన్నారు.

"ధైర్యవంతుడు అంటే భయం తెలియని వాడు కాదు, దాన్ని జయించిన వాడు" –నెల్సన్ మండేలా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

సెప్టెంబర్ 08th Rythumithra

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 09th Horticulture

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 10th Saagu Chattalu

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 12th Aarogya Mithra

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 13th Vyavasayam

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 14th Spoorthy

11:00AM – 12:00PM



"పతనానికి కారణమైన సోమరితనాన్ని విడచి నేర్చుకునేవారు ఎప్పుడూ ఉన్నతంగానే ఉంటారు" – రామకృష్ణ పరమహంస

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు<br>VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br>సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM<br>సెప్టెంబర్ 11th MANO MITHRA 04:00PM – 05:00PM<br>సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు RRB GROUP-D<br>05:00PM – 05:30PM 05:30PM – 06:00PM<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br>సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు IBPS<br>07:00PM – 07:30PM 07:30PM – 08:00PM<br>08:00PM – 09:00PM | సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు RRB GROUP-D<br>05:00AM – 05:30AM 05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు IBPS<br>07:00AM – 07:30AM 07:00AM – 08:00AM<br>08:00AM – 09:00AM<br>సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు SIET<br>10:00AM - 10:30AM 10:30AM - 11:00AM<br>12:30PM - 01:00PM 01:55PM - 02:25PM<br>02:40PM - 03:10PM 03:35PM - 04:05PM<br>04:10PM - 04:40PM<br>సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు NMMS<br>11:00AM - 11:30AM 11:30AM - 12:00PM<br>సెప్టెంబర్ 14th AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br>సెప్టెంబర్ 14th MANOMITHRA 12:00PM – 01:00PM<br>సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు DR. BROAU<br>01:00PM – 01:55PM<br>సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు CURRENT AFFAIRS<br>03:10PM – 03:35PM<br>సెప్టెంబర్ 08 నుంచి సెప్టెంబర్ 14 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 05:30PM 05:30PM - 06:00PM<br>09:00PM - 09:30PM 09:30PM - 10:00PM<br>సెప్టెంబర్ 08th Spoorthy 05:00PM – 06:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET